ఎమ్మెల్సీ సురభివాణి పుట్టినరోజు వేడుకలు

కోహెడ, ఏప్రిల్ 1: మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహా రావు కుమార్తె, ఎమ్మెల్సీ సురభి వాణి 76వ పుట్టిన రోజు వేడుక లను మంగళవారం కోహెడలో సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్య క్రమంలో స్థానిక నాయకులు పొన్నాల లక్ష్మణ్, పేర్యాల సుధా కర్‌రావు, బాలయ్య పాల్గొ న్నారు.

కోహెడలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

బీఆర్ఎస్ నేతకు పరామర్శ

కోహెడ, ఏప్రిల్ 1: బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు గోపగోని సుభాష్‌గౌడ్ ప్రమాదవశాత్తు ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి గాయపడ్డాడు. మంగళవారం తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం నాయకుడు పచ్చి మట్ల రవీందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఇప్పర పల్లి అనంతరాములు, ఎనగందుల శంకర్, మంద మల్లేశం అతడిని పరామర్శించారు.

సుభాష్‌గౌడ్‌ను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సుభాష్ గౌడ్ ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలు సుకున్నారు.

హెచ్‌సీయూ భూములు అమ్మడం దుర్మార్గం

చేర్యాలలో పోలీసులు అరెస్టు చేసిన సీపీఎం నాయకులు

మద్దూరులో అరెస్ట్ అయిన సీపీఎం నాయకులు

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట్‌మావో

చేర్యాల, ఏప్రిల్ 1 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్ముకో వడం దుర్మార్గమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట్‌మావో విమర్శిం చారు.హెచ్‌సీయూ భూముల అమ్మకం పై నిర సన చేపడుతున్న సీపీఎం నాయకులను మంగ శవారం పోలీసులు పట్టణంలో ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన సాగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే భూములు విక్ర యించే కార్యక్రమాన్ని విరమించుకోవాలని, హెచ్‌సీయూ భూములు కాపాడేందుకు సీపీఎం ఉద్యమాలు చేపడుతుందన్నారు.అక్ర మంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ సర్కారు అవివేకానికి నిదర్శనమన్నారు.రాబోయే రోజుల్లో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో నాయకులు రాళ్లబండి నాగ రాజు, పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిన మల్లేశం,రేపాక కుమార్ ఉన్నారు.

సీపీఎం నాయకుల అరెస్టు

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 1: హెచ్ సీయూ భూములు విక్రయించవద్దని సీపీఎం రాష్ట్ర కమిటీ చేపట్టిన ధర్నా నేపథ్యంలో మంగ శవారం ఉదయం సీపీఎం మద్దూరు, ధూళి మిట్ట మండల కార్యదర్శులు షఫిక్‌అహ్మద్, పోతిరెడ్డి రాజును పోలీసులు ముందోస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శులు మాట్లాడుతూ హెచ్ సీయూ భూముల అమ్మకాల ఆలోచనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చ రించారు. విద్యార్థుల అరెస్టులతో ఉద్యమా లను ఆపలేరన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ

విజేతలకు బహుమతులు అందజేస్తున్న రాజగోపాలచారి

మిరుదొడ్డి, ఏప్రిల్ 1: మిరుదొడ్డి టౌన్‌లో బొందుల నాగరాజు (నాని), నేరండ్ల శివ గౌడ్ స్మారకార్థం మార్చి 31వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు వారి చిన్న నాటి స్నేహితులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిం చారు. మిరుదొడ్డి టౌన్‌కు చెందిన 2013-14టెన్త్ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు మొదటి, ద్వితీయ బహుమతులు గెలుచు కున్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

82.5 శాతం పన్నులు వసూలు

గజ్వేల్, ఏప్రిల్ 1: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్ను లు రూ.4.81కోట్ల డిమాండ్‌కు రూ. 4.01కోట్లు వసూలు చేసినట్లు కమిషనర్ గోలొ్కండ నర్సయ్య తెలిపారు. ఉగాది, రంజాన్ పండుగ రోజు కూడా పన్నులు వసూలు చేసినట్లు తెలిపారు. ఉద్యోగులు, సిబ్బంది నిరంతర కృషి, పట్టుదలతో 82.5శాతం పన్నులు వసూలు చేశామ న్నారు. ఈ సందర్భంగా పన్నుల వసూళ్లకు సహకరించిన మున్సిపల్ పట్టణ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

మందుబాబులకు జరిమానా

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 1: మద్యం తాగి వాహనాలు నడిపిన మందుబాబులకు సిద్ది పేట న్యాయస్థానం మంగళవారం జరి మానా విధిస్తూ తీర్పును వెలువరించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ సర్కిల్ పరిధిలో పోలీస్ సిబ్బం దితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించా మన్నారు. తనిఖీల్లో మద్యం తాగి వాహ నాలు నడుపుతున్న 16 మంది పట్టుబడ్డ రన్నారు. ఈ మేరకు మందుబాబులను న్యాయమూర్తి కాంతారావు ఎదుట హాజరు పర్చగా విచారణ చేపట్టి వాహనదారులకు రూ.28,500 జరిమానా విధించారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 1: అంతర్రాష్ట్ర దొంగను త్రీటౌన్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెంకు చెందిన గుర్రం అఖిల్ అలియాస్ తాడిశెట్టి మణికంఠ పొన్నాల వై జంక్షన్ వద్ద ఉన్న గౌరీ శంకర్ తరుణి వైన్స్‌లో మార్చి 29న వైన్‌షాప్ పై కప్పు రేకులు తొలిగించి షాపులోకి ప్రవేశించి రూ. 30,0 00 నగదు, రెండు మద్యం బాటిల్స్ దొంగి లించారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. మంగళవారం నిందితుడు పొన్నాల వై జంక్షన్ వద్ద హైదరాబాద్ వెళ్లడానికి అను మానాస్పదంగా తిరుగుతుండగా వెళ్లి పట్టు కుని విచారించగా వైన్‌షాప్‌లో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. నేరస్తుడి నుంచి నగదు రూ. 30వేలు, మద్యం సీసా, రేకులు ఇప్పడానికి ఉపయోగించిన పానలు (రించ్), తాడును స్వాధీనం చేసు కొని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. గతంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో పలు దొంగతనాల్లో అతడు నేరస్తుడిగా ఉన్నట్లు సీఐ తెలిపారు.

అంబేద్కర్ విగ్రహాన్ని తొలిగిస్తే ఊరుకోం

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 1: అంబేద్కర్ విగ్ర హాన్ని తొలిగిస్తే ఊరుకోమని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్య క్షుడు ఐలయ్య హెచ్చరించారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సిద్ది పేట నుంచి ముండ్రాయి మీదుగా ఎల్క తుర్తి వరకు కొనసాగుతున్న హైవే రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ముండ్రాయిలో 16 ఏండ్ల క్రితం ఏర్పాటు చేసిన అంబే ద్కర్ విగ్రహాన్ని తొలిగించే కుట్రలు చేస్తు న్నారని మండిపడ్డారు. జాతీయ రహదారి విస్తరణ పేరుతో విగ్రహాన్ని తొలిగిస్తే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో నేతలు రమేశ్, సంజీవ్, న్యాయవాది బాపురావు, మల్లేశ్, రాంబా బు, కనకయ్య, బాల్‌రాజ్, మహేశ్, ప్రసా ద్, రాజేశ్, యాదగిరి పాల్గొన్నారు.

రైతులను ఆదుకున్నది బీఆర్ఎస్సే

గజ్వేల్, ఏప్రిల్ 1: పదేండ్లలో రైతులను ఆదు కుని వారికి ఎలాంటి కష్టాలు రాకుండా చూసుకున్నది బీఆర్ఎస్సే అని అక్కారం మాజీ సర్పంచ్ బాలచంద్రం అన్నారు. మంగళవారం గ్రామానికి చెందిన బోయిన సాయిబాబాకు రూ.49,500 విలువైన సీఎం ఆర్ఎఫ్ చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సహకారంతో

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న నాయకులు

పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసి నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు విజయ్, చంద్రం, నర్సింహులు, స్వామి, రాజు, భూమయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

వర్గీకరణ అనంతరమే ఉద్యోగాలు భర్తీ చేయాలి

చేర్యాల, ఏప్రిల్ 1: ఎస్సీ వర్గీకరణ అనంత రమే ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్య క్షుడు బంగారిగల్ల కిరణ్‌కుమార్, గోనేపల్లి మహేశ్ డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లో మంగళవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగను బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మర్యాదపూర్వ కంగా కలిసి పూలబొకే అందజేసి అభినంద నలు తెలిపారు. అనంతరం చేర్యాలలో వారు మాట్లాడుతూ 30 ఏండ్లు ఎనలేని పోరా టాలు చేసి మందకృష్ణ ఎస్సీ వర్గీకరణ సాధిం

మందకృష్ణను కలిసిన బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు

చారన్నారు. కేంద్రం మందకృష్ణకు పద్మశ్రీ ఇచ్చి సత్కరించడం మాదిగలకు జరిగిన న్యాయమన్నారు.

నేడు మిరుదొడ్డిలో రక్తదాన శిబిరం

సమావేశంలో మాట్లాడుతున్న మొగుళ్ల ఐలయ్య

మిరుదొడ్డి, ఏప్రిల్ 1: గ్రామీణ పల్లెలోని యువతీ యువకులు రక్తదానం చేసి ప్రమా దాలకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధి తులను కాపాడాలని బీఆర్ఎస్ నాయకుడు, నైపుణ్య ఆర్గనైజేషన్ సంస్థ జిల్లా చైర్మన్ మొ గుళ్ల ఐలయ్య అన్నారు. మిరుదొడ్డిలో మంగ శవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. బుధవారం మిరుదొడ్డిలోని సీతారాముల కల్యాణ మం డపం ఆవరణలో నైపుణ్య ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తా మన్నారు. గ్రామాల్లోని యువతీ, యువ కులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపుని చ్చారు. బీఆ ర్ఎస్ నాయకులు చంద్రారెడ్డి, ఎల్లయ్య, సాయి, రమేశ్, నర్సింహులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ న్యాయమూర్తి స్వాతిరెడ్డి

చింతమడకలో మాట్లాడుతున్న స్వాతిరెడ్డి

సిద్దిపేట, ఏపిల్ 1: బాల్య దశ నుంచే చట్టా లపై అవగాహన పెంచుకోవాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ న్యాయమూర్తి స్వాతిరెడ్డి సూచించారు. మంగళవారం సిద్ది పేట రూరల్ మండలం చింతమడకలో ఎంజేపీ పాఠశాలలో లీగల్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతరాజ్యాంగంలో ప్రతి పౌరుడికి హక్కులు పొందుప ర్చిందర్చడం జరిగిందన్నారు. జిల్లాలో లీగల్ సెల్ అథారిటీని సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. ఈ మధ్యకాలంలో పోక్సో కేసులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయ న్నారు. విద్యార్థులు జీవితంలో సక్సెస్ కావా లంటే మీకు నచ్చిన రంగంలో నైపుణ్యం సాధించాలన్నారు. రూరల్ ఎస్సై అపూర్వరెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చట్టాల మీద అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవిలత, న్యాయవాది అరవింద్, సిబ్బం ది శ్రీనివాస్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ప్రతినిధులు

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన చేర్యాల బార్ అసోసియేషన్ ప్రతినిధులు

చేర్యాల, ఏప్రిల్ 1: నూతనంగా ఏర్పడిన చేర్యాల బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు ఆరెళ్ల వీరమ ల్లయ్యగౌడ్ ఆధ్వర్యంలో అసోసి యేషన్ ప్రతినిధులు మంగళ వారం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సాయిరమాదేవిని మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఎన్నిక అధ్యక్ష,కార్యదర్శుల నియామకం తది తర వివరాలను జిల్లా ప్రధాన న్యాయమూ ర్తికి వివరించారు.జిల్లా జడ్జిని కలిసిన వారిలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కాటం సురేందర్, ప్రధాన కార్యదర్శి తాటికొండ ప్రణీత్, సహాయ కార్యదర్శి పొన్నం సురేశ్, సీనియర్ న్యాయవాదులు బూరుగు యాద గిరిగౌడ్, గూడెం శ్రీధర్ ఉన్నారు.

సమయానికి రాని వైద్యులపై చర్యలు తీసుకోవాలి

గజ్వేల్, ఏప్రిల్ 1: గజ్వేల్‌లో సమయపాలన పాటించని వైద్యులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎల్లయ్య కోరారు. ఈ సందర్భంగా మంగళవారం దవా ఖాన ఆర్ఎంవో రాముకు వినతిపత్రం అంద జేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అత్యవసర సమయం లో వచ్చే రోగులకు వైద్యం అందేలా చూడా లన్నారు. దవాఖానకు వచ్చే రోగులకు వైద్యం అందడం లేదని, డాక్టర్లు, నర్సులు, హౌస్ కీపింగ్ సిబ్బంది బెదిరింపులకు పాల్పడుతూ రోగులను దవాఖాన నుంచి బయటకు పంపి స్తున్నారన్నారు. అత్యవసర విభాగానికి వెళ్తే ఓపీకి వెళ్లాలని సూచిస్తున్నారని, దాంతో వైద్యం చేయించుకోలేక రోగులు ఇంటికి వెళ్తున్న సందర్భాలు ఉన్నాయన్నారు. కార్యక్ర మంలో నాయకుడు రంగారెడ్డి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ మనుచౌదరి తదితరులు

హుస్నాబాద్‌రూరల్, ఏప్రిల్ 1: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రా లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. మంగళవారం ఆయన మండలంలోని పోతారం(ఎస్)లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ మనుచౌదరితో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలో మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పోతారం(ఎస్)లో ప్రారంభించా మన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 8వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌లో రైతులకు సంబంధించి అనేక ప్రయోజనాలు చేకూ రేలా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లకు కూడా ప్రభు త్వం బోనస్ ఇస్తుందన్నారు. ధాన్యం తూకం విషయంలో ఎక్కడైనా అవకతవకలకు పాల్ప డితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకు వచ్చే రైతులు ఎండబెట్టి తీసుకురావాలన్నా రు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరు పతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, వ్య వసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయ భూములు కాపాడాలి

సమావేశంలో మాట్లాడుతున్న సత్తిరెడ్డి

కొమురవెల్లి, ఏప్రిల్ 1: మల్లన్న ఆలయ భూములు కాపాడేందుకు అన్నివర్గాల ప్రజలు కలిసి రావాలని సీపీఎం జిల్లా కార్య దర్శి వర్గసభ్యుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో మండల కార్యదర్శి తాడూరి రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడారు. కొమురవెల్లి మల్లన్న ఆలయ భూములు కాపాడేందుకు సీపీఎం ఆధ్వర్యంలో కోర్టులో ప్రజా ప్రయో జనాల వ్యాజ్యం దాఖలు చేసినట్లు తెలిపారు. గత మూడేండ్లుగా న్యాయపోరాటం చేస్తున్నా మని, మల్లన్న ఆలయ భూములు రక్షించేం దుకు అన్ని రాజకీయ పార్టీలు, మండల ప్రజలు ముందుకు రావాలన్నారు. సమావే శంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కృష్ణా రెడ్డి, దాసరి ప్రశాంత్, తేలు ఇస్తారి, మల్లేశం, బాలకిషన్, భరత్‌కుమార్ పాల్గొన్నారు.



కోహెడ: సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తున్న నిర్మల, తహశీల్దార్ సురేఖ

సన్నబియ్యం పంపిణీ

అక్కన్నపేట: సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ అనంతరెడ్డి, తదితరులు

బెజ్జంకి, ఏప్రిల్ 1: రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మండలంలోని దేవక్కపల్లిలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద లు సన్నబియ్యంతో కడుపు నిండా భోజనం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. లబ్ధిదా రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ, నాయకులు దామోదర్, రత్నాక ర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోహెడలో..

కోహెడ ఏప్రిల్ 1: మండల కేంద్రంలోని గొరి ట్యాల సునంద రేషన్ దుకాణాంలో మంగళ వారం ఏఎంసీ చైర్‌పర్సన్ బోయిని నిర్మల-జయరాజ్, తహసీల్దార్ కె.సురేఖ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసమే సన్నబియ్యం పంపిణీ పథకాన్ని పారంభించిందన్నారు. సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మారెట్ కమిటీ వైస్ చైర్మన్ భీంరెడ్డి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు మంద ధర్మయ్య, నాయకులు గొరిట్యాల లక్ష్మణ్, బాలకిషన్, గోవిందు రమేశ్, దొమ్మాట జగన్‌రెడ్డి, ముంజ తిరు పతి, ఎండీ జాకీర్, చింతకింది శంకర్, వేల్పు ల వెంకటస్వామి, గాదాసు రాజేందర్, మ ండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

8న పుస్తకావిష్కరణ సభ

పుస్తకావిష్కరణ సభ ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరిస్తున్న మంజీరా రచయితల సంఘం ప్రతినిధులు

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 1: తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి రచించిన బందారం కథల పుస్తకావిష్కరణ సభ ఈనెల 8న సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో జరుగుతుందని మంజీరా రచయి తల సంఘం అధ్యక్షుడు రంగచారి తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం సంఘం ప్రతినిధులతో కలిసి పుస్తకసభ ఆహ్వాన పత్రాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ.. సిధారెడ్డి కవి,రచయి తగా సాహిత్య ప్రపంచంలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఆయన స్వగ్రామ మైన బందారంలో తన జీవిత అనుభవ పాఠాన్ని కథలుగా రూపొందించి బందారం కథల పేరిట పుస్తకాన్ని వెలువరించారన్నారు. పుస్తకావిష్కరణ సభకు కవి,గాయకుడు, శాసన మండలి సభ్యుడు దేశపతి శ్రీనివాస్, సంపాదకుడు శ్రీనివాస్, రచయిత శంకర్ తదితరులు హాజరవుతారన్నారు. సభకు సాహిత్యకారులు,గాయకులు, కళాకారులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్య క్రమంలో యాదగిరి, రాజిరెడ్డి, బాలయ్య, అశోక్, భగవాన్‌రెడ్డి, యాదగిరి, మధుసూద న్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హైవే పనులు అస్తవ్యస్తం

- హైవే పనులతో కుంటుపడుతున్న వ్యాపార, వాణిజ్యం
- తవ్వినచోటే తవ్వుతూ పనులను సాగదీస్తున్న కాంట్రాక్టర్
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, వ్యాపారులు
- మంత్రి, కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

హుస్నాబాద్ పట్టణంలో నెలల తరబడి కొనసాగుతున్న పనులు

హుస్నాబాద్‌లోని మల్లెచెట్టు చౌరస్తాలో రోడ్డును తవ్వుతున్న దృశ్యం

హుస్నాబాద్, ఏప్రిల్ 1: మండలంలోని ఎల్క తుర్తి నుంచి హుస్నాబాద్ మీదుగా సిద్దిపేట వరకు జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా హుస్నాబాద్ పట్ట ణంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. నెలలు గడు స్తున్నా పట్టణంలో జరుగుతున్న హైవే నిర్మాణ పనుల్లో మాత్రం పురోగతి కనిపించడం లేదు. తొమ్మిది నెలల క్రితం హుస్నాబాద్ పట్టణంలో రోడ్డు నిర్మాణ పనులు మొదలయ్యాయి. ఇందులో భాగంగా దుకాణాల ముందు భాగా లను కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేయగా యజమానులు సకాలంలోనే పూర్తి చేశారు. డ్రైనేజీ నిర్మాణం, విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరిం చడం, రోడ్డు నిర్మాణం చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో వ్యాపారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. పట్టణంలో ప్రధాన రహదారి కావడం, దుకాణాలు మొత్తం ఇదే రహదారిపై ఉండటం వల్ల దుకాణాల ఎదుట తవ్వకాలు జరపడంతో నెలల తరబడి దుకాణాల్లోకి వెళ్లే అవకాశం లేక వ్యాపారాలు కుంటుపడుతున్నాయని వ్యాపా రులు వాపోతున్నారు. తవ్వినచోటే తవ్వడం, కంకరపోయడం, మళ్లీ తీసివేయడం చేస్తుండ టంతో ధుమ్ము, ధూళితో దుకాణాదారులు, వాహనదారులు విసిగిపోతున్నారు.

తొమ్మిది నెలలుగా పూర్తికాని 2.5కి.మీ.ల రోడ్డు పనులు

జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా హుస్నాబాద్ పట్టణ పరిధిలో రెండున్నర కిలో మీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేయాల్సిఉంది. తొమ్మిది నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంపై పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. పోతారం(ఎస్) నుంచి కొత్త చెరువు వరకు డ్రైనేజీ నిర్మాణ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. ప్రధాన కూడళ్లలో ఇప్పటి వరకు డ్రైనేజీ నిర్మాణం చేయలేదు. దీంతో మురుగు రోడ్డుపైకి రావడం, దుర్వాసన వెదజల్లడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కేవలం రెండున్నర కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి ఇన్ని రోజులు ఎందుకవుతుందని, కావాలని జాప్యం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తు న్నారు. విద్యుత్ వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా మారిందని, ఉదయం నుంచి సాయంత్రం వరకు కరెంట్ లేక దుకాణాదారులు, కుటీర పరిశ్రలమ యజమానులు ఇబ్బందులు పడు తున్నారు. ట్రాఫిక్ ఒకవైపునుంచే వెళ్లడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రోడ్డు డైవర్షన్ సూచికలు కూడా ఏర్పాటు చేయకపో వడం గమనార్హం.

మెయిన్‌రోడ్డులో రోడ్డు తవ్వడం వల్ల నిలిచిపోయిన వాహనాలు

అంబేద్కర్ చౌరస్తాలో మట్టితవ్వి రోడ్డుకు అడ్డంగా పోస్తున్న దృశ్యం

మంత్రి, కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

హైవే రోడ్డు నిర్మాణ పనుల వల్ల పట్టణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ పలుమార్లు హైవే అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతిని ధులతో సమావేశం నిర్వహించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినా ఫలితం లేదు. వర్షాకాలం కంటే ముందే అధికారులతో సమావేశమైన మంత్రి రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. మూడు నెలలు గడిచినా పనుల్లో పురోగతి కనిపించకపోవడం విశేషం. కలెక్టర్ మనుచౌదరి సైతం హైవే పనులను సందర్శించి అధికారులతో మాట్లాడి వెంటనే పూర్తి చేయాలని ఆదే శించినా సంబంధిత అధికారులు లెక్కచే యడం లేదు. మంత్రి మరోసారి అధికా రులకు ఆదేశాలు జారీ చేసి పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని పట్టణం లోని దుకాణాదారులు, వ్యాపారులు, వాహనదారులు కోరుతున్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు క్రింద పేర్కొన్న షెడ్యూల్ ఆస్తిని శ్రీ గొల్లపల్లి @ గోలిపల్లి సుధాకర్ రెడ్డి, S/o. నర్సింహారెడ్డి నుండి కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు సామాన్య ప్రజలకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. శ్రీ గొల్లపల్లి @ గోలిపల్లి సుధ